329)గౌళ

ప|| గట్టిగా దెలుసుకొంటే కన్నదే కంటి గురుతు। దట్టమై సుజ్ఞానము తనలోనే వున్నది॥

చ|| బయలే పంటలు పండె బయలే పాడి విదికె। బయలు ప్రపంచమై భ్రమయించెను।
బయటనే ప్రకృతియు బయటనే జీవులు। బయటనే బ్రహ్మము పరిపూర్ణమాయె॥

చ|| ఆకసము చూలాయ నాకసము రూపులాయ-। నాకసము సంసారమై యలపడెను।
ఆకసాన దివియును నాకసాన లోకములు। ఆకసాన శ్రీహరి యవతారమందెను॥

చ|| అంతరంగమే భోగము అంతరంగమే యోగము। అంతరంగమే అన్నిటి కావాసమయ్యె।
అంతరంగాన శ్రీవేంకటాధిపు డున్నవాడు। అంతరంగాన మోక్షము అతడే యొసగెను॥